సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా
శుక్రవారం । 8 । డిసెంబర్ । 2023



కిలో టమాట రూ.20
అనంతపురం శివారులోని కక్కలపల్లి మండీలో గురువారం కిలో టమాట గరిష్టంగా రూ.20, కనిష్టంగా రూ.8, సరాసరిన రూ.14 ప్రకారం ధర పలికింది.



రైల్వేస్టేషన్ నుంచి బస్సులు
ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్‌కు రైళ్లు రద్దు చేసినందున ధర్మవరం రైల్వేస్టేషన్ నుంచి పుట్టపర్తికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ డీఎం సత్యనారాయణ తెలిపారు.

గరిష్ఠం/కనిష్ఠం
34.2°/ 19.5°
జిల్లా పరిధిలో గురువారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం వేళ చలి వాతావరణం నెలకొంది. గంటకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో వాయువ్య దిశగా గాలి వీచింది.

న్యూస్‌రీల్

మాతా,శిశు మరణాలను అరికట్టండి



సమీక్షిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: జిల్లాలో మాతా శిశు మరణాలను కేవలం విశ్లేషణలతో సరిపెట్టకుండా లోతైన విచారణ చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మాతా శిశు మరణాలపై డీఎంహెచ్‌ఓ ఎస్వీ కృష్ణారెడ్డి, డీసీహెచ్ఎస్ తిప్పేంద్రనాయక్, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ మాతా శిశు మరణాలు జరిగిన ప్రతిసారీ సమీక్షించుకుంటున్నా మరణాల సంఖ్య తగ్గక పోవడం విచారకరమన్నారు. బిడ్డ మృతి చెందినా, తల్లి మృతి చెందినా ఆ కుటుంబానికి తీరని వేదన మిగులుతుందన్నారు. వైద్యశాఖలో అన్ని సదుపాయాలు కల్పించినా తీరు మారడం లేదన్నారు. ఎక్కడేనా సిబ్బంది నిర్లక్ష్యం ఉన్నా, తల్లిదండ్రుల నిర్లక్ష్యం ఉన్నా సహించేది లేదన్నారు. జిల్లాలో ఆగస్టు , సెప్టెంబర్ నెలల్లో 6 మాతృ మరణాలు, 10 శిశు మరణాలు సంభవించడం దారుణమన్నారు. ప్రతి మరణానికీ కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించారు. సరైన వివరణ ఇవ్వని వైద్య సిబ్బందికి నోటీసులు ఇవ్వాలని డీఎంహెచ్‌ఓ, డీసీహెచ్ఎస్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సెబ్ దాడులు



పట్టుబడిన మద్యం చూపుతున్న 'సెబ్' పోలీసులు

పుట్టపర్తి టౌన్: జిల్లాలో సెబ్ దాడులు కొనసాగుతున్నాయి. ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు పెనుకొండ, హిందూపురం, తూముకుంట చెక్‌పోస్టులో దాడులు నిర్వహించి 80 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని రెండు కేసులు నమోదు చేశారు. హిందూపురం పట్టణంలో మట్కా బీటర్ల పై దాడులు నిర్వహించి రూ.3,630 నగదు సీజ్ చేసి పోలీస్టేషన్‌కు అప్పగించారు.



ప్రసంగిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం, చిత్రంలో ఎంపీ మాధవ్, ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక



బస్సుయాత్రకు తరలివచ్చిన అశేష జన వాహినిలో ఓ భాగం

మడకశిరలో జన సునామీ

మడకశిర జన సంద్రంగా మారింది. ఎటు చూసినా వైఎస్సార్‌సీపీ జెండాలు రెపరెపలాడాయి. జై జగన్... జయహో జగన్ నినాదాలు హోరెత్తాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తరలిరావడంతో 'సామాజిక సాధికార బస్సు యాత్ర ' విజయవంతమైంది. నాయకుల ప్రసంగాలు వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్తేజం నింపాయి.

- మడకశిరలో సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం
- భారీగా తరలివచ్చిన ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం
- గతానికి నేటికీ ఎంతో మార్పువచ్చిందన్న ప్రజాప్రతినిధులు



జనసందోహం నడుమ సాగుతున్న సామాజిక సాధికార బస్సుయాత్ర

మడకశిర: పట్టణంలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర అట్టహాసంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో ప్రధాన వీధులన్నీ సందడిగా మారాయి.

బడుగు, బలహీన వర్గాలు తలెత్తుకునేలా..

బడుగు, బలహీన వర్గాలు తలెత్తుకుని తిరిగేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన చేస్తోందని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మనూరు జయరాం, బాపట్ల ఎంపీ నందిగం సురేశ్ అన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమన్యాయం పాటిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మాలగుండ్ల శంకరనారాయణ అధ్యక్షతన మడకశిరలోని వైఎస్సార్ సర్కిల్‌లో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో వారు మాట్లాడారు.

హిందూపురం రోడ్డు నుంచి...

హిందూపురం రోడ్డులోని శ్రీసరస్వతి విద్యా మందిరం నుంచి గురువారం మధ్యాహ్నం సాధికర బస్సు యాత్ర ప్రారంభమైంది. దారి పొడవునా వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలు, జెండాలు, పూల వర్షంతో ప్రజా ప్రతినిధులు, నాయకులకు ఘన స్వాగతం లభించింది. బస్సుపై నుంచి నాయకులు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వైఎస్సార్ సర్కిల్ వద్ద సాధికార బస్సుయాత్రను ముగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రసంగించారు. మంత్రి గుమ్మనూరు జయరాంతో పాటు ఎంపీలు నందిగం సురేశ్, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యేలు శంకరనారాయణ, డాక్టర్ తిప్పేస్వామి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీశ్‌కుమార్‌యాదవ్, వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక, మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





దప్పు వాయిద్యాల నడుమ అభిమానులు, కార్యకర్తల కోలాహలం

బాబు గొప్పలు మాటలకే పరిమితం



'ఐటీ కంపెనీలు తెచ్చాను. హైటెక్ సిటీ కట్టాను. సత్యనాదెళ్లను నేనే తయారు చేశాను. సుందర్ పిచాయ్‌ను తెచ్చింది నేనే' అని చంద్రబాబునాయుడు గొప్పలు మాటలకే పరిమితం అయ్యాయి. మూడుసార్లు సీఎం అయినప్పటికీ.. ప్రజలకు ఆయన చేసిందేమీ లేదు. వనజాక్షి వంటి మహిళా అధికారులను అగౌరవపరిచిన టీడీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలు గౌరవంగా బతకాలంటే సీఎంగా జగనన్న ఉండాలి.

– గోరంట్ల మాధవ్, హిందూపురం ఎంపీ

మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి



వచ్చే ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురుతుంది. జగనన్నే మరోసారి సీఎం కావడం తథ్యం. మడకశిర నియోజకవర్గానికి వైఎస్ కుటుంబం చేసిన సేవలు మరువలేనిది. హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ నిర్మాణానికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి శ్రీకారం చుట్టారు. జగనన్న వచ్చాక ప్రతి ఏటా మడకశిరకు కృష్ణా జలాలు అందించారు. జగనన్న మీద ఉన్న అభిమానంతోనే నేడు మడకశిర జనసంద్రంగా మారింది.

– తిప్పేస్వామి, మడకశిర ఎమ్మెల్యే

అన్ని వర్గాలకు న్యాయం



బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారు. సామాజిక సాధికారత ఈ ప్రభుత్వంలోనే సాధ్యమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 70 శాతం పదవులు ఇచ్చిన ఘనత కూడా జగనన్నదే. రానున్న ఎన్నికల్లో జగన్ తలపెట్టిన 'వై నాట్ 175' లక్ష్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

– మాలగుండ్ల శంకరనారాయణ, పెనుకొండ ఎమ్మెల్యే

మహిళలకు తగిన గౌరవం దక్కింది



జగనన్నతోనే సాధికారత సాధ్యమైంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహిళలకు తగిన గౌరవం దక్కింది. గతంలో ప్రభుత్వ ఫలాలు అందాలంటే జన్మభూమి కమిటీల ఆమోదం కావాల్సి వచ్చేది. నేడు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ అవుతోంది. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి.

– బోయ గిరిజమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్

క్లుప్తంగా

ఆర్థిక లావాదేవీలు మరింత పెరగాలి

- డీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత



రికార్డులు పరిశీలిస్తున్న లిఖిత

హిందూపురం: రుణాల మంజూరు, డిపాజిట్ల సేకరణ తదితర అంశాల్లో ఆర్థిక లావాదేవీలు మరింత పెరగాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులను ఆ బ్యాంక్ చైర్‌పర్సన్ ఎం.లిఖిత ఆదేశించారు. హిందూపురంలోని సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్‌ను గురువారం ఆమె తనిఖీ చేశారు. డిపాజిట్ల సేకరణ, రుణాల మంజూరుపై ఆరా తీశారు. నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బంగారు తాకట్టు, పంట, స్వయం సహాయక సంఘాలు, జేఎల్‌జీ రుణాల మంజూరు చొరవ తీసుకోవాలన్నారు. రుణాల మంజూరుతో పాటు అదే స్థాయిలో రికవరీల్లోనూ పురగతి ఉండాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇది రైతు ప్రభుత్వం



మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి

హిందూపురం అర్బన్: రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కొనసాగుతోందని, రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఆర్‌బీకేల ద్వారా సీఎం వైఎస్ జగన్ చేరువ చేయడమే ఇందుకు నిదర్శనమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అన్నారు. హిందూపురం మండలం కిరికెర-1 ఆర్‌బీకేను గురువారం ఆయన పరిశీలించారు. రైతులు, సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. రబీ విత్తన పంపిణీ, బోరుబావుల కింద నీటి లభ్యత, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, నానో యూరియా ప్రాముఖ్యత, పంటలకు మద్దతు ధర తదితర అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటా ఓ పాడి ఆవు పెంచడం ద్వారా పాల దిగుబడులు పెంచిన వారమవుతామని, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇది మంచి మార్గమని సూచించారు. సమావేశంలో సర్పంచ్ భాగ్యమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు బసిరెడ్డి, పురుషోత్తమరెడ్డి, రైతులు నరసింహప్ప, జనార్దన్, రామాంజమ్మ, సచివాలయ సిబ్బంది శరత్‌బాబు, పఠాన్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

యువకుడి దుర్మరణం

గోరంట్ల: మండలంలోని కరావులపల్లి తండా సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకున్న ప్రమాదంలో మందలపల్లి గ్రామానికి చెందిన కుమార్ (23) మృతి చెందాడు. తన ద్విచక్ర వాహనంలో వ్యక్తిగత పనిపై కరావులపల్లి తండాకు వెళ్లిన ఆయన పని ముగించుకుని తిరుగు ప్రయాణంలో వేగాన్ని నియంత్రించుకోలేక అదుపు తప్పి కిందపడ్డాడు. ఘటనలో కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పాలన

మారిన పేదల బతుకులు

- రైతులకు వరంగా మారిన ఆర్‌బీకేలు
- మేధావుల సదస్సులో కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం





మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం (చిత్రంలో) జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శంకరనారాయణ, ఎమ్మెల్యే తిప్పేస్వామి, హాజరైన మేధావులు

మడకశిర: చంద్రబాబు హయాంలో మడకశిర నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మడకశిరలోని శ్రీసరస్వతి విద్యామందిరం ఉన్నత పాఠశాలలో గురువారం మేధావుల సదస్సు జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి జయరాంతో పాటు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాలగుండ్ల శంకరనారాయణ, ఎమ్మెల్సీ గంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, హిందూపురం సమన్వయకర్త దీపిక, నియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ పాలనలో పేదల బతులకు మారాయని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే పథకాలు అందేవన్నారు. ప్రజల కష్టసుఖాలను ఏనాడూ చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో కరువు కాటకాలతో ప్రజలు నానా కష్టాలు పడ్డారన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు అన్నదాతలకు అండగా నిలిచాయన్నారు. అనంతరం జగన్ పాలనపై పలువురు మేధావులు సంతృప్తి వ్యక్తం చేస్తూ మడకశిర నియోజకవర్గ అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. వారు ఏమన్నారో వారి మాటల్లోనే...

ప్రతి కుటుంబానికి లబ్ధి..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాల లబ్ధి చేకూరుతోందని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం మడకశిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూనే అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. వివిధ సంక్షేమ పథకాలతో ఈ నాలుగున్నరేళ్లలో నేరుగా పేదల ఖాతాల్లోకి రూ.2.50 లక్షల కోట్లను జమ చేశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సేవలను ఇంటి ముంగిటకే తీసుకెళ్లిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇలాంటి సేవలు అందడం లేదన్నారు. సమావేశంలో జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శంకరనారాయణ, ఎమ్మెల్యే తిప్పేస్వామి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మడకశిర నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరం



సీఎం వైఎస్ జగన్ పాలన సంతృప్తికరంగా ఉంది. ప్రధానంగా ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరంగా మారింది. మడకశిర మున్సిపాలిటీలో నెలకున్న సమస్యలు పరిష్కరించాలి. పరిశుభ్రతపై దృష్టి సారించాలి. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలి.

– అహమ్మద్ అలీ, విద్యాధికుడు, మడకశిర

సంక్షేమ పథకాలు బాగున్నాయి



సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయి. వీటితో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయి. మడకశిర పట్టణంలోని పలు రోడ్లకు కల్వర్టులు నిర్మించి వర్షపు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి.

– గోపాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మడకశిర

సంక్షేమ సారథి వైఎస్ జగన్



ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సీఎం వైఎస్ జగన్ నెరవేర్చారు. సంక్షేమ సారథిగా ఖ్యాతి గాంచారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించిన సీఎం వైఎస్ జగన్‌ను ఈ రోజు నిరుపేదలు ఓ కుటుంబ సభ్యుడిగా భావించి ఆదరిస్తున్నారు.

– కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ మడకశిర

ఆర్టీసీ విలీనంతో సమూల మార్పు



ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేశారు. దీంతో కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయి. గతంలో నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. సచివాలయ వ్యవస్థతో ఎందరో నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు.

– నరసింహులు, ఆర్టీసీ డ్రైవర్, మడకశిర

సైనిక సంక్షేమ నిధికి రూ.25 వేల విరాళం



విరాళం అందజేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: సైనిక సంక్షేమ నిధికి కలెక్టర్ అరుణ్‌బాబు రూ.25 వేలు విరాళాన్ని అందజేశారు. త్రివిధ దళాల (ఆర్మీ ఫ్లాగ్ డే) పతాక దినోత్సవం సందర్భంగా గురువారం ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రూ.25వేలు విరాళాన్ని చెక్కు రూపంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి జిల్లా శ్రీనివాసులుకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైనిక సంక్షేమ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగులు అన్వర్ బాషా, ధర్మవరం రామిరెడ్డి, సైనిక సంక్షేమ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రికార్డు అసిస్టెంట్ మృతి

పుట్టపర్తి అర్బన్: మండలంలోని నిడిమామిడి ఉన్నత పాఠశాల రికార్డు అసిస్టెంట్ హాజీరా (55) గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఉదయం స్వగ్రామం గోరంట్ల నుంచి పాఠశాలకు చేరుకున్న ఆమె ఛాతీలో నొప్పితో బాధపడుతుంటే ఉపాధ్యాయులు వెంటనే సత్యసాయి ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సాయంత్రం ఆమె మృతి చెందింది. హాజీరా భర్త కానిస్టేబుల్‌గా పనిచేస్తూ మృతి చెందారు. దీంతో కారుణ్య నియామకం కింద ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు. బుక్కపట్నం, పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించారు. నాలుగేళ్ల క్రితం పదోన్నతిపై నిడిమామిడి ఉన్నత పాఠశాలకు రికార్డు అసిస్టెంట్‌గా వెళ్లారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలున్నారు.

సమన్వయంతో పనిచేయండి



ప్రసంగిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు



పాల్గొన్న పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు

- సెక్టార్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణ సమయంలో సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లిలోని ఓ కళ్యాణ మంటపంలో సెక్టార్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ అరుణ్‌బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, ఏఎస్పీ విష్ణు, డీఆర్‌ఓ కొండయ్య, ఆర్డీఓ భాగ్యరేఖ, డీఎస్పీలు మున్సిపల్ కమిషనర్లు, సీఐలు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన సెక్టార్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

1516 పోలింగ్ కేంద్రాలు..

కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ త్వరలో సాధారణ ఎన్నికలు-2024 జరగనున్న నేపథ్యంలో సెక్టార్ ఆఫీసర్లు ఎన్నికల విధి విధానాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వగానేని పని మొదలవుతుందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంతో సెక్టార్ ఆఫీసర్లదే కీలక భూమిక అన్నారు. జిల్లాలో 6 నియోజక వర్గాలు, 32 మండలాల్లో 1516 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సెక్టార్ ఆఫీసర్ల విధి విధానాలను తెలియజేయడానికి ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని బుక్‌లెట్ రూపంలో అందించామన్నారు. సందేహాలు వస్తే వచ్చే శిక్షణ తరగతుల్లో నివృత్తి చేసుకోవాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లకు మెజిస్ట్రేట్ అధికారాలు ఉంటాయని ఎన్నికల సమయంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమన్వయంతో పనిచేయాలి..

జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలను ముందుగానే తెలుసుకొని సమస్యాత్మక వ్యక్తులను గుర్తించాలని కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. ఒక్కో సెక్టార్ పరిధిలో 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని శుక్రవారం నుంచి ఆయా కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. భవనాల పరిస్థితి, విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యం తదితరాలను గుర్తించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో సైతం ఓటింగ్‌కు ఎలాంటి సమస్యలు వస్తాయో ముందస్తుగా గుర్తించాలన్నారు. గతంలో జరిగిన సంఘటనలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. గతంలో ఎన్నికల విధులను నిర్వర్తించిన అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అధికారుంతా సమన్వయంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏఎస్పీ విష్ణు మాట్లాడుతూ సెక్టార్ ఆఫీసర్లు తమకు కేటాయించిన విధులను అంకిత భావంతో నిర్వర్తించాలన్నారు. ఓటింగ్‌లో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సెక్టార్ ఆఫీసర్ల విధి విధానాలపై డీఆర్‌ఓ కొండయ్య పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ మైనుద్దీన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి సతీవియోగం



ఉమాదేవి (ఫైల్)



ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని ఓదారుస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

వజ్రకరూరు: ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవి (55) గురువారం కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్సకు స్పందించక గురువారం ఉదయం మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని రాత్రి కొనకొండ్లకు తీసుకొచ్చారు. గ్రామస్తులతో పాటు ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు.

కొనకొండ్లలో విషాదఛాయలు..

ఉమాదేవి మరణంతో కొనకొండ్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కుమారుడు వై.భీమిరెడ్డి, కుమార్తె వై.కీర్తిరెడ్డి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం ఎమ్మెల్యేలు వై.వెంకట్రామిరెడ్డి, వై.సాయిప్రసాద్‌రెడ్డి, వై.బాలనాగిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు వై.సీతారామిరెడ్డి, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. శివరామిరెడ్డికి మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్ ఫోన్ చేసి సానుభూతి తెలిపారు. గురువారం రాత్రి కొనకొండ్లకు మంత్రి గుమ్మనూరు జయరాం, ఏపీసీసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వ చేరుకుని శివరామిరెడ్డికి సానుభూతి తెలిపారు.

నేడు అంత్యక్రియలు

శుక్రవారం మధ్యాహ్నం ఉమాదేవి భౌతికదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులు తెలిపారు.

ఆత్మకు శాంతి చేకూరాలి..

ఉమాదేవి ఆత్మకు శాంతి చేకుర్చాలని వైఎస్సార్‌సీపీ నేతలు దేవుడిని ప్రార్థించారు. గురువారం ఉరవకొండలో జరిగిన మైనార్టీల కృతజ్ఞత సభలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ రిజ్వాన్, అనంతపురం మేయర్ మహ్మద్ వసీం, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ తదితరులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

సచివాలయ వ్యవస్థ అద్భుతం



మాట్లాడుతున్న పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

అనంతపురం సిటీ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సచివాలయ వ్యవస్థ దేశంలోనే అద్భుతమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి కొనియాడారు. అనంతపురంలోని జెడ్పీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న డీపీఆర్‌సీలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. సచివాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులను కోరారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని జెడ్పీ, డీఎల్‌డీఓలు, డీపీఓలు, డీఎల్‌డీఓలు, ఎంపీడీఓలు, ఈఓఆర్‌డీలు హాజరయ్యారు.

పోలీసుల సంక్షేమానికి కలసి పనిచేద్దాం



మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

పుట్టపర్తి టౌన్: జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కలసికట్టుగా పనిచేద్దామని పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో నిర్వహించిన వెల్ఫేర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త జిల్లాలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలు, పెండింగ్ బకాయిలు, తదితర అంశాలను సమీక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, ఏఓ సుజాత, వెల్ఫేర్ ఆర్‌ఐ రాజశేఖర్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, గాండ్ల హరినాథ్, దాదాపీర్, సరోజ, ఆర్‌ఐలు టైటాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

'108'లో ప్రసవం



నవజాత శిశువును చూపుతున్న ఈఎంటీ అమరనాథ్

హిందూపురం టౌన్: పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా 108 అంబులెన్స్‌లోనే ప్రసవించింది. వివరాలు... సోమందేపల్లి మండలం నల్లూరుకు చెందిన గర్భిణి భాగ్యలక్ష్మికి గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు మొదలయ్యాయి. దీంతో ఆమె కుటుంబసభ్యుల నుంచి సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడకు చేరుకుని ఆమెను హిందూపురంలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు కాన్పు కష్టతరం కావడంతో అనంతపురంలోని సర్వజనాస్పత్రికి రెఫర్ చేశారు. దీంతో 108 అంబులెన్స్‌లో ఆమెను అనంతపురానికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో రాప్తాడు మండలం మరూరు వద్దకు చేరుకోగానే నొప్పులు తీవ్రం కావడంతో వాహనాన్ని పైలెట్ షమీవుల్లా రోడ్డు పక్కన ఆపేశాడు. ఈఎంటీ అమరనాథ్ ఆమెకు సాధారణ కాన్పు చేశారు. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం సర్వజనాస్పత్రికి తల్లీబిడ్డను చేర్చారు. పరీక్షించిన వైద్యులు తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు నిర్ధారించారు.

మహిళాశక్తితో అభ్యున్నతి

- 'ఉన్నతి' పథకం కింద ఆరుగురికి ఆటోలు అందజేత
- సున్నా వడ్డీ కింద రూ.28,00,621 లబ్ధి



లబ్ధిదారురాలికి తాళాలు అందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశ పెట్టిన ఉన్నతి మహిళా ఆటో శక్తి పథకం ఎంతగానో ఉపయోగపడుతోందని కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ఆటోలు అందజేసే కార్యక్రమాన్ని గురువారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఆరుగురు మహిళలకు ఆటోలను అందించారు. లబ్ధిదారుల్లో ఇద్దరు ఎస్సీ మహిళలు, నలుగురు ఎస్టీ మహిళలు ఉన్నారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. జీవనోపాధుల పెంపునకు ఒక్కో మహిళకు రూ.3,01,671 ను సున్నా వడ్డీ కింద అందజేసి వాటి ద్వారా ఆటోలను కొనుగోలు చేయించిందన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి భారం లేకుండా రుణాల కంతులు చెల్లించి కుటుంబాలను పోషించుకోవాలని కలెక్టర్ సూచించారు.

అర్హులు వీరే:

నల్లమాడకు చెందిన డ్వాక్రా సంఘంలో ఉన్న అనిత , సంతోషిబాయి తనకల్లుకు చెందిన దుర్గమ్మ, బత్తలపల్లికి చెందిన మునికళ, చంద్రకళ , అమడగూరుకు చెందిన మీనాక్షి ఉన్నారు. వీరంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు. ఆరుగురు రూ.28,00,621 లబ్ధి పొందారు. ఒక్కో ఆటో ఖరీదు రూ.3,35,190 కాగా సభ్యురాలి వాటా కింద ఒక్కొక్కరు రూ.33,629 చెల్లించాల్సి ఉంటుంది.

చాలా సంతోషంగా ఉంది



సొంతంగా ఆటో కొనుగోలు చేసి నడుపుతుంటే చాలా సంతోషంగా ఉంది. జగనన్న రుణం తీర్చుకోలేనిది. ఇప్పుడు కుటుంబ పోషణకు, పిల్లలను చదివించుకోవడానికి కూడా ఎలాంటి ఇబ్బంది లేదు. కంతులను కచ్చితంగా కడుతూ రుణాన్ని కూడా తీర్చేస్తాను.

– సంతోషిబాయి, నల్లమాడ

వడ్డీ లేకుండా రుణాలు



ఆటో కొనుగోలు చేయడానికి సున్న వడ్డీతో రుణాలు అందించడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం వడ్డీలకే ఇల్లు గుల్లవుతోంది. రుణాలు ఇచ్చిన వాళ్లు ఇంటికే వచ్చి అడుగుతుంటే ఎంతో ఇబ్బందిగా ఉండేది. నా వాటా చెల్లించగానే బ్యాంకులు రూ.3 లక్షలకు పైగా రుణాన్ని ఇచ్చాయి.

– మీనాక్షి, అమడగూరు

ఎంతో మంచి పథకం



మహిళా డ్రైవర్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతి మహిళా ఆటో శక్తి పథకం చాలా మంచి పథకం. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీలు ఎంతో అభివృద్ధి సాధించవచ్చు. సున్న వడ్డీకే రుణాలు అందించడం కంతుల ద్వారా తీర్చే సౌలభ్యం ఉండటంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల సతాయింపులు ఉండవు.

– దుర్గమ్మ, తనకల్లు

చిన్నారుల నృత్య నీరాజనం



మహాసమాధి చెంత చిన్నారులు

ప్రశాంతి నిలయం: పర్తి యాత్రలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసిన అనకాపల్లికి చెందిన సత్యసాయి భక్తులు రెండో రోజు గురువారం సత్యసాయి సన్నిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బాలవికాస్ చిన్నారులు ప్రదర్శించిన 'ధర్మో రక్షిత రక్షితః' సూక్తి ఆధారంగా బాలవికాస్ చిన్నారులు ప్రదర్శించిన మహాభారతంలోని ఘట్టాలు ఆకట్టుకున్నాయి. అనంతరం మహాసమాధిని సందర్శించుకున్నారు.